నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జనగామ

ఆదివారం 12 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 12, 2023 | JANAGAON | పేజీలు : 8 PAGES



కంఠాయపాలెంలో బతుకమ్మలతో మంత్రి ఎర్రబెల్లికి స్వాగతం పలుకుతున్న మహిళలు

‘పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నారు.. పాలకుర్తి నియోజకవర్గంలో ఎస్సారెస్పీ, దేవాదుల కాల్వల ద్వారా చెరువులకు గోదావరి జలాలందించాం.. రహదారులు, కాలేజీలు, వైద్యశాలలు నిర్మించాం.. తొర్రూరు మున్సిపాలిటీలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేశాం..’ అని బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం తొర్రూరు మండలం కంఠాయపాలెం, గుర్తూరు, ఖానాపురం, అమ్మాపురం, జీకే తండా, హచ్చుతండ, చింతలపల్లి, కొమ్మనపల్లి తండా, వెలికట్ట, భోజ్యా, పెద్దమంగ్యా, టీక్యా తండాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంపై అవగాహన లేని కాంగ్రెస్ అభ్యర్థికి ఓటేస్తే మోసపోతామని ఎర్రబెల్లి తెలిపారు. ఎన్నికల్లో ఓడిపోతే తిరిగి అమెరికా వెళ్తుందని, అలాంటి వారికి ఓటేయొద్దని సూచించారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.
-తొర్రూరు, నవంబర్ 11

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి..

## సీఎం కేసీఆర్ పాలనలోనే పండుగలా వ్యవసాయం

తొర్రూరు మండలం గుర్తూరులో బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు



- చుట్టపు చూపుగా వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోగానే మళ్లీ అమెరికా వెళ్తుంది..
- ఈ ప్రాంతంపై కనీస అవగాహన లేని వారికి ఓటేస్తారా?
- పాలకుర్తిని అభివృద్ధి చేసింది నేనే..
- ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలి
- బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

3



# నర్సంపేట ప్రగతి పూదోట

నియోజకవర్గ అభివృద్ధిలో పెద్ది మార్క్

మధ్య పేజీలో

- కేసీఆర్ సర్కారు చొరవతో నిధుల వరద
- బీఆర్ఎస్‌తోనే ఐదేళ్లలో మారిన రూపురేఖలు
- కన్నారావుపేట వద్ద తొలి హార్టికల్చర్ రీసెర్చ్ సెంటర్
- రేపు నర్సంపేట నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ రాక

నర్సంపేట నియోజకవర్గం ఐదేళ్లలో విశేష ప్రగతి సాధించింది. బీఆర్ఎస్ సర్కారు చొరవతో నియోజకవర్గ రూపురేఖల్ని మార్చడంలో స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తనదైన ముద్రవేశారు. గతంలో ఎమ్మెల్యేలుగా ఉన్న ప్రతిపక్ష నాయకులు ఈ ప్రాంతాన్ని గానీ ఇక్కడి సమస్యలను పట్టించుకోక నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదు. కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో నిధుల వరద పారడంతో పాటు ఇచ్చిన హామీలను నెరవేర్చడం, మెడికల్ కళాశాల, హార్టికల్చర్ రీసెర్చ్ సెంటర్, జిల్లాస్థాయి ఆస్పత్రి, క్రిటికల్ కేర్ సెంటర్, తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్ లాంటి ఇవ్వని హామీలనూ పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చింది. ఇలా ఉద్యమనేత, ఎమ్మెల్యే పెద్ది చొరవతో అనతికాలంలోనే నర్సంపేట అన్నింటా అద్భుతమైన అభివృద్ధి సాధిస్తోంది. కాగా రేపు నర్సంపేట నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభకు బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ రానుండగా ఎమ్మెల్యే పెద్ది ఆధ్వర్యంలో ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. - వరంగల్, నవంబర్ 10 (నమస్తే తెలంగాణ)

# కాంగ్రెస్‌ను నమ్మితే సంక్షేమ పథకాలు బంద్..

- తెలంగాణ అంధకారమవడం ఖాయం
- ఆ పార్టీ అభ్యర్థికి ఓటడిగే హక్కు లేదు
- కారు గుర్తుకు ఓటేసి అభివృద్ధికి సహకరించాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- జనగామ పట్టణం 1,13,14,16 వార్డుల్లో ప్రచారం

8లో



జనగామ పట్టణంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

# హస్తంకు ఓటేస్తే మళ్లీ వలసలే..



కొత్తపల్లిలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

- ప్రజలను మభ్యపెట్టేందుకు వస్తున్న విపక్షాలను నమ్మొద్దు
- మతతత్వ బీజేపీకి ఓటుతో గుణపాఠం చెప్పాలి
- అభివృద్ధి కేరాఫ్ అయిన బీఆర్ఎస్‌ను గెలిపించాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

2లో



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య, డీసీపీ సీతారాం

# ఎన్నికలకు యంత్రాంగం సిద్ధం

- జిల్లాలో పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ
- 80 ఏళ్ల పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దనే ఓటేసే ఛాన్స్
- జిల్లా ఎన్నికల అధికారి సీహెచ్ శివలింగయ్య

2